

2లో


## ఆక్రమణ లో ఉన్న రూ.కోటి విలువచేసే దేవాలయ భూములు స్వాధీనం


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జనవరి : 25 శనివారం సంపుటి : 29 సంచిక : 22

# రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా..!

**- ఇదే బాటలో అయోధ్య రామిరెడ్డి**

**- వైకాపా కు షాక్ మీద షాక్**

(అగ్ని ప్రతినిధి, అమరావతి)

వైయస్సార్ కాంగ్రెసు పార్టీకి షాక్ మీద షాక్ తగులుతుంది. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, రాజకీయాలకు ఇక సెలవు అని ప్రకటించారు.. ఈలోగా మరో రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి కూడా వైకాపా కు రాజీనామా చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో వైకాపా కు షాక్ మీద షాక్ తగిలినట్టైంది.విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏ రాజకీయపార్టీ లోను చేరడం లేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బులో ఆశించి రాజీనామా చేయడంలేదు అని అన్నారు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తి గతం, ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చెయ్యలేదు అని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వై యస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను అని అన్నారు.రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కి,నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిన భారతమ్మ కి సదా కృతజ్ఞుడిని అని ప్రకటించారు.జగన్ కి మంచి జరగాలని కోరుకుంటున్నా, పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా అని అన్నారు.కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశానని, దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్ని ఇచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపు ఇచ్చిన ప్రధాని మోడీ కి, హోం మంత్రి అమిత్ షా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని అన్నారు.టీడీపీతో రాజకీయంగా విభేదించానని, చంద్రబాబు కుటుంబంతో వ్యక్తి గతంగా విభేదాలు లేవు,పవన్ కళ్యాణ్ తో చిరకాల స్నేహం ఉందని చెప్పారు.నాభవిష్యత్తు వ్యవసాయం అని,సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకి, మిత్రులకి, సహచరులకి, పార్టీ కార్యకర్తలకి ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నట్లు సాయిరెడ్డి తెలిపారు.

## పరిటాల రవీంద్ర ...ఒక చరిత్ర



**- డాక్టర్ మన్నే రవీంద్ర**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 24):

దివంగత రాష్ట్ర మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జీవితం ఒక చరిత్ర అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర పేర్కొన్నారు.పరిటాల రవీంద్ర మృతి చెంది రెండు దశాబ్దాలు అయినా కూడా రాష్ట్ర ప్రజల మనసుల్లో ఉన్నారన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలను రూపుమాపాలని ఆయన చేపట్టిన కృషి రాష్ట్రం యావత్తు తెలుసన్నారు. కానీ కొన్ని అరాచక శక్తుల చర్యలు వల్ల అసువులు బాసిన కూడా నేటికీ రాష్ట్ర ప్రజల మదిలో ఉన్నారన్నారు. ఒక వ్యక్తిగా కాక ఒక వ్యవస్థగా బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తాను నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు పోరాటాలు చేసిన ఏకైక వ్యక్తి పరిటాల రవీంద్ర అన్నారు.

2లో

## సమస్యల పరిష్కారం కోసమే

# మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం



**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 24): వార్డుల లోని సమస్యల తక్షణ పరిష్కారం కోసమే మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం అని శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు.పట్టణంలోని 1 వ వార్డ్ లో మన ఊరు -మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శుక్రవారం ఒకటో వార్డులో అధికారులతో నాయకులతో కలసి పర్యటించడం జరిగిందని ముఖ్యంగా ఒకటో వార్డ్ లో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని, శుక్రవారం సాయంత్రానికి డ్రైనేజీ పరిశుభ్రం చేయాలని

2లో

## ఆక్రమణ లో ఉన్న రూ.కోటి విలువచేసే దేవాలయ భూములు స్వాధీనం

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 24) : మార్కాపురం చెరువు ఆయకట్టు కింద ఉన్న సుమారు 8 ఎకరాల పైచిలుకు భూములు ఆక్రమణలకు లోనయ్యాయి. శుక్ర వారం ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు ఆధ్వర్యంలో ఎండోమెంట్ అధికారులు, రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు సహాయంతో ఆ భూముల లో దేవాదాయ శాఖ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసింది. ఆ భూములను స్వాధీన ం చేసుకున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు తెలిపారు. ఆలయాల భూము లు ఎక్కడ ఆక్రమణకు గురైనా వాటిని స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. ఈ కా ర్యక్రమంలో ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి, రమేష్ , ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఎస్ ఐ రాజమోహన్, విఆర్ఓ లు రమణారెడ్డి,వెంగళ రెడ్డి,కోటేశ్వరరావు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర ...ఒక చరిత్ర

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఆయన వర్ధంతి సందర్భ ంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర తో పాటు స్థానిక నాయకులు వడ్లమూడి లింగయ్య, షేక్ జిలాని, నలగాటి ఆత్మ, కాకర్ల కోట య్య, ఊట్ల సీతారామయ్య, కొల్లిపాటి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు ,కార్య కర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం

మొదటి పేజి తరువాయి

అధికారులకు తక్షణ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇక రెండవ సమస్య పంట కాలువ పూర్తిగా డ్రైనేజీ తో వ్యర్థాలతో నిండిపోయి ఉందని దాంతో వార్డు లో తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నదని, వార్డ్ ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బంది పదు తున్నారని దీనిని శుభ్రం చేయడానికి తక్షణమే టెండర్లు పిలుస్తున్నామని అన్నారు. మూడవ సమస్య అక్కడక్కడ త్రాగునీటి సమస్య ఉన్నదని వార్డ్ ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారని గతంలో కాంట్రాక్టు చేసిన వారు అసంపూర్తిగా పూర్తి చేశారని తక్షణమే ఆ కాంట్రాక్టర్లను పిలిచి దాన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లోటిడిపి నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, మౌలాలి, గుంటక సుబ్బారెడ్డి, 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, నీటి సంఘం అధ్యక్షులు దగ్గుల శ్రీనివా సరెడ్డి, పటాన్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ నారాయణ , తెలుగుదేశం నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెడ్డిచర్ల వీఆర్ఏ వెంకటేశ్వర్లు కు అవార్డు

అగ్ని న్యూస్,కొమరోలు (జనవరి 24) :
మండలం లోని రెడ్డిచర్ల గ్రామ సహాయకుడు వి వెంకటేశ్వర్లు ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవార్డుకు ఎంపికైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. వెంకటేశ్వర్లు నేడు విజయవాడలో గవర్నర్ నజీర్ అహ్మద్ చేతుల మీదుగా అవార్డును అందుకో నున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. వెంకటేశ్వర్లు ఈ అవార్డుకు ఎంపిక కావ డం పట్ల కొమరోలు మండల గ్రామ సహాయకులు, రెవెన్యూ సిబ్బంది, విఆర్వోలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 24):
మండల కేంద్రం తర్లుపాడు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విశ్వస్పందన పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ అధికారిణి మాట్లాడుతూ ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారని, అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పా ల్పడుతున్నారన్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారని వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టి సా రించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రా రంభించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ లక్ష్మీ, అంగన్వాడీ టీచర్స్ పద్మావతీ, లలి త, అచ్చమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

## జడ్ పి బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర సామాజిక తనిఖీ బృందం తనిఖీ

### - సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన తనిఖీ బృందం



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 24): డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, పి యం పోషణ, సమగ్ర శిక్షణ ద్వారా అందుతున్న వివిధ రకాల వనరుల వినియోగం, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు, వివిధ స్థాయిలలో పొందిన పత కాలు, క్రీడా సంభందిత అంశాలపై సామాజిక తనిఖీ బృందం వారు 23, 24 తేదీలలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 28 రకాల రిజిస్టర్లు, డాక్యుమెంట్స్, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. 23 న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచి చూడటం, పరిసరాల పరిశీలన, మరుగుదొడ్ల పరిశీలన, నీటి సరఫరా .. త్రాగునీటి సరఫరా..తరగతుల నిర్వ హణ మొదలగు వాటిని పరిశీలించడం, విద్యార్థుల నుంచి సమాచారాన్ని సేకరించడం జరిగింది. శుక్రవారం సామా జిక తనిఖీ బృందం వారిచే గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభకు స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ షేక్. ముంజాత్ ఎం.ఇ.ఓ-2..కె.. శర్వాణి, స్టేట్ రిసోర్స్ పర్సన్ టి.వెంకటేశ్వర రావు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, వి ద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.డి ఆర్ పి యం.వెంకటేశ్వరరావుజి. సత్యనారాయణ తమ తనిఖీ నివేదికను చది వి వినిపించడం జరిగింది. గ్రామ సభలో విద్యార్థుల తల్లిదండ్రులు తనిఖీ కమిటీ నేతృత్వంలో పాఠశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం, మరుగుదొడ్లు, విద్యార్థుల భోధన అభ్యసన తదితర అంశాల గురించి చర్చించి వారి అ భిప్రాయాలను తీసుకోవడం జరిగింది.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అన్ని రికార్డుల నిర్వహణ, నిధుల వి నియోగం, సమగ్ర శిక్ష కార్యక్రమాల అమలు.. అభివృద్ధి కార్యక్రమాలు..డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన నిర్వహణ. .అకడమిక్..నాన్ అకడమిక్ తదితర అంశాలపై తనిఖీ బృందం సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు పాఠశాల ప్రధానో పాధ్యాయులు. పేరెంట్ కమిటీ సభ్యులు, సిబ్బందిని అభినందించారు.. విద్యార్థుల భవితవ్యానికి పాఠశాల అందిస్తున్న సేవలను ప్రశంసించారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి24): ఐసిడిఎస్ అర్బన్, రూరల్ ప్రాజెక్ట్ కార్యాలయాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం తహసిల్దార్ చిరంజీవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ,గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బాలిక దినోత్సవ ప్రాధాన్యత ను వివరించారు. ప్రభుత్వం బాలికల రక్షణ కోసం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లు రవి కుమారి, బుజ్జి, రమాదేవి, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ను కలిసిన ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు దొండేటి నాగేశ్వర రెడ్డి



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (జనవరి 24): వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన దొండేటి నాగేశ్వర రెడ్డి శుక్రవారం యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.తనకు ఈ పదవికి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. వారి తోపాటు ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం నాయకులు అంబటి జయసింహ రెడ్డీ, అల్లు సదా శివారెడ్డి, అల్లు నరేంద్ర రెడ్డి, గాలి యోగేశ్వర్ రెడ్డి, వెన్నా కాశీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## ఉద్రిక్తత ల నడుమ బోడె రామచంద్ర యాదవ్ పొదిలి పర్యటన

**- బాధితుల పక్షాన నిలబడేందుకు పుంగనూరు నుండి పొదిలి కి సుదీర్ఘ ప్రయాణం**

**- ఉత్కంఠగా ఎదురు చుసిన గ్రామస్థులు**

అగ్ని న్యూస్,పొదిలి (జనవరి 24): మండలంలోని సల్లురు గ్రామంలో గత రాత్రి మృతదేహం ఖననం విషయంలో రెండు సామాజిక వర్గాల మద్య తీవ్ర వివాదం చోటు చేసుకోగా అర్ధరాత్రి తీవ్ర ఉద్రిక్తతల నడుమ పోలీసులు,రెవెన్యూ అధికారుల సహాయంతో ఎట్టకేలకు అంత్యక్రియలు పూర్తి చేశారు. విషయం తెలుసుకున్న రామచంద్ర యాదవ్ తన సామాజిక వర్గానికి అండగా నిలబడటానికి పుంగనూరు నుంచి పొదిలి కి రోడ్డు మార్గాన వచ్చి మృతుని స్వగ్రామం వెళ్ళి బాధితులను పరామర్శించారు.అనంతరం బాధితులతో పోలీస్ స్టేషన్ సందర్శించే ప్రయత్నం చేయగా పోలీసులు కొంతమంది నే అనుమతించగా ఇష్టపడని రామచంద్ర యాదవ్ రోడ్డుపై బైటాయించి బాధితులకు న్యాయం చేయాలని ,ఎస్సై,సి.ఐ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ససేమిరా అన్నారు. దాదాపు గంటసేపు పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచి పోయింది.అయితే రామచంద్ర యాదవ్ ఏవిధంగా ఆలోచించారో తెలియదుగాని సడన్ గా నిరసన మద్యలో నుంచి లేచి తన కారు ఎక్కి ఇది చాలా అమానవీయ ఘటన అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని,ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్తానని వెళ్ళి పోయారు. ఆయన అండగా ఉంటాడని పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలకు ఏవిధమైన సందేశం లేకుండా వెళ్ళి పోవడంతో బాదితులు నిరుత్సాహానికి గురయ్యారు. అసలు ఏమైందొ అర్ధంకాక అయోమయంలో పడ్డారు. రోడ్డు పై నిరసన తెలపటానికి వివిధ వాహనాలలో వచ్చిన గ్రామ ప్రజలు పోలీసులు వారివారి వాహనాలను తమ సెల్ ఫొన్లు బందించి ఒక ట్రాక్టర్ ను అయితే సరైన పత్రాలు లేవని అడ్డుకున్నారు. నిరసన తెలపడానికి వచ్చిన బాధితుల పై పోలీసులు ఏ విధమైన కేసులు నమోదు చేస్తారోనని ఆందోళనకు గురవుతున్నారు.



## నేటి బాలికలే... రేపటి నారీ శిరోమణులు

**- ఎంఈఓ ఆంజనేయులు**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 24): నేటి బాలికలే రేపటి నారీ శిరోమణులు అని ఎంఈఓ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం మండలంలోని కెజీబీవీ పాఠశాలలో యస్ ఒ తిరుమలదేవి అధ్యక్షతన జరిగిన జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమంలో ఎంఈఓ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుని అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించా లన్నారు. ఒకానొకప్పుడు గడప దాటని సంస్కృతి నుండి నేడు అంతరిక్ష యానం వరకూ కూడా మహిళలు ముందు వరుసలలో వుంటున్నారన్నారు. బాల్యం చాలా విలువైనదనీ దానిని సద్వినియోగం చేసుకోవాలనీ మంచి లక్ష్యాలు నిర్దేశించు కోవాలనీ పిలుపు నిచ్చారు. ఎందరో వీర వనితలు మనకు ఆదర్శం కావాలని, ఝాన్సీ లక్ష్మీబాయి , రాణీ రుద్రమదేవి , సరోజినీ దేవి,యూసఫ్ జాయ్ మలాలా వంటి వారిగురించి తెల్సుకోవాలనీ మీ జీవితాలు కూడా మరొకరికి ఆదర్శవంతంగా వుండేటట్లు లక్ష్యాలు నిర్దేశించుకోవాలని తెలిపారు. అధ్యక్షురాలు తిరుమలదేవి మట్లాడుతూ విద్యార్థి దశనుండే స్నేహతత్వం, సమాజసేవ ,వంటి మంచి లక్షణాలు పెంపొందించు కోవాలని , అమ్మాయిలు అన్నిరంగాల్లో రాణించటానికి మంచినడవడిక , క్రమశిక్షణ అవసరమనీ , తల్లిదండ్రులు గురువులకు మంచిపేరు తీసుకుని వచ్చేవిధంగా ఉండాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ పాఠశాల అంటే కేవలం చదువు మాత్రమే కాదనీ జీవిత లక్ష్యాలను నిర్దేశించే కర్మాగారం అనీ అందులో ప్రతి ఒక్కరి పాత్ర ఉంటుందని పాఠశాలలో మంచి విద్యా వంతులైన ఉపాధ్యాయినిలున్నారని వారి సేవలు అభినందనీయమని, వారి సేవలు ఉపయోగించు కోవాలనీ పిలుపునిచ్చారు. బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలతో మొక్కలు నాటించి ప్రతిజ్ఞ చేయించారు. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
25 శనివారం , జనవరి 2025

## దొర్రై షణ్ముగ మణిని కలిసిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 24): తమిళనాడు రాష్ట్ర బిజెపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ దొర్రై షణ్ముగ మణిని గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్,సత్య వేడు అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ డి శ్రీకాంత్ లు చెన్నైలో ఐటీసీ హెూటల్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. గిద్దలూరు సమస్యల మీద ఆయనకి వినతి పత్రం అందజేశారు. ప్రధాన సమస్య గిద్దలూరు రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గిద్దలూరు లో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా బిజెపి కేంద్ర సాయంతో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అలాగే సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలంటూ తమిళనాడు రాష్ట్ర బిజెపి వైస్ ప్రెసిడెంట్ దొర్రై షణ్ముగమణి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడ రైల్వే బ్రిడ్జి, సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని అప్పిశెట్టి ఉదయ శంకర్ కు హామీ ఇచ్చారు.

## బాదినేనిపల్లె లో పశు ఆరోగ్య శిబిరాలు



అగ్ని న్యూస్,కొమరోలు (జనవరి 24):మండలం లోని బాదినేనిపల్లె గ్రామంలో శుక్రవారం పశు ఆరోగ్య శిబిరాల క్యాంప్ ను పశు వైద్య చికిత్సకులు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ఈ పశుఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ నాగార్జున , పశు సంవర్ధకశాఖ సహాయకులు కరిష్మా , నీలిమ , చాణిక్య , శ్రీనివాసులు , కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పశువులకు టీకాలు వేసి పశువులకు అనారోగ్యం సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు డాక్టర్ వెంకటేశ్వర్లు వివరించి చెప్పారు.




## ఆడపిల్ల దేశానికి గర్వకారణం

### - జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి

అగ్నిన్యూస్,గిద్దలూరు(జనవరి 24):ఆడపిల్ల దేశానికి గర్వకారణం అని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి తెలిపారు. శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక రాజు పారామెడికల్ కాలేజీలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి, లింగ వివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసము పోరాటం అనేవి బాలిక దినోత్సవ లక్ష్యాలు అన్నారు మనదేశంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తొలిసారిగా ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజుని పురస్కరించుకొని జనవరి 24 వ తేదీని జాతీయ బాలిక దినోత్సవంగా జరుపుతారని అన్నారు.పురుషులతో సమానంగా మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న, నేటికీ ఆ లక్ష్యం సాధించ లేకపోవడం గమనార్హం అన్నారు. మనదేశంలో ఆడపిల్లలు అనేక వివక్షతలు ఎదుర్కొంటున్నారన్నారని ఎన్నో చట్టాలు ఉన్న రక్షణ కల్పించలేక పోవడం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో అమ్మాయిలకు కనీసము మరుగుదొడ్లు లేని పాఠశాలలు కోకొల్లలని గణాంకాలు చెబుతున్నా యన్నారు. పేదరికం కారణంగా చాలామంది అమ్మాయిలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారన్నారు. చిన్నతనం లోనే అమ్మాయిలు బాల కార్మికులుగా మారిపోతున్నారన్నారు.ఇంటి పనుల్లో, కుటుంబ పోషణకై పని మనుషులుగా మారిపోతున్నారని అన్నారు. అసంఘటిత రంగంలో, భవన నిర్మాణంలో ఇటుక బట్టీలలో ఎక్కువగా అమ్మాయిలు పనిచేస్తున్నారన్నారు. పని ప్రదేశాలలో సౌకర్యాలు,భద్రత లేక లైంగిక వేధింపులకు ,దాడులకు,.అక్రమ రవాణాకు గురి అవుతున్నారన్నారు. ఫోక్సో చట్టం, బాలికా సంరక్షణ చట్టాలు ఎన్ని ఉన్నా నేటికీ ప్రతిరోజు పదుల సంఖ్యలో బాలికలపై అఘాయిత్యాలు జరుగుతున్నా యన్నారు. బాలిక సాధికారత వస్తేనే మహిళా సాధికారత వస్తుందని దానికి విద్య ఏకైక మార్గము అన్నారు.జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతము చేయడంలో బాలికల పాత్ర ఉందని అందరూ గ్రహించా లన్నారు. భారతదేశ అభివృద్ధి బాలికల అభ్యున్నతి పై ఆధారపడిందని పాలకులు గ్రహించాలని వారు బాలికా సంరక్షణ కోసం మరెన్నో నూతన పథకాలను ప్రవేశ పెట్టాలన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు కొండేటి రాజేష్,అధ్యాపకులు విజయ లక్ష్మి, నాగమణి,షేక్ మహభూభి, కృష్ణవేణి,సుష్మిత విద్యార్థులు పాల్గొన్నారు.



## 26న శ్రావణి హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం

అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి24):ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా మార్కాపురం పట్టణంలోని శ్రావణి హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు, మహిళలకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించబడునని వైద్యశాల అధినేత్రి చప్పల్లి కనక దుర్గ తెలిపారు. ఈ క్యాంపు నందు ఓపి స్కానింగ్ ఉచితముగా చూడబడునని అదేవిధంగా రిపబ్లిక్ డే రోజు బుక్ చేసుకున్న గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్, నార్మల్ డెలివరీ కి అయిన బిల్లు మొత్తం నందు 30% రాయితీ ఇవ్వబడునని తెలిపారు. కావున గణతంత్ర దినోత్సవం రోజు నిర్వహించే ఈ క్యాంపును మార్కాపురం పరిసర ప్రాంత గర్భిణీ స్త్రీలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt)
A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)